ఘనంగా హిందీ భాషా దినోత్సవం

నెల్లూరు (టౌన్): నగరంలోని డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో హిందీ భాషా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తమిళనాడు కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు నారాయణరాజు హాజరయ్యారు. అనంతరం హిందీ భాషా ప్రాధాన్యంపై కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ప్రిన్సిపల్ గిరి, హిందీ శాఖ అధ్యక్షుడు సురేంద్ర, వైస్ ప్రిన్సిపల్ రమణ, అధ్యాపకులు జోజీ, సత్యనారాయణ, ఈశ్వరమ్మ, దివ్య, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

- పొదలకూరు రోడ్డులోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం 19 మందికి అవార్డులను ప్రదానం చేశారు. హిందీ ఉపాధ్యాయులు సుధారాణి, ప్రసన్నకవిత, సరితను సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ: నవాబుపేట సీబీనగర్‌లోని మున్సిపల్ పాఠశాలలో హిందీ వ్యాసరచన, గీతాల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు జాస్మినమ్మ, ఉపాధ్యాయులు నాగేశ్వరమ్మ, ప్రసన్నలక్ష్మి, మురళీకృష్ణ, గౌస్‌మొహిద్దీన్, ముస్తాక్ అహ్మద్, బ్రహ్మయ్య, విజయభాస్కర్, కమలమ్మ పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు

నెల్లూరు సిటీ: వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేయనున్న గణేశ్ విగ్రహాల నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. నగరంలోని ఇరుకళల పరమేశ్వరి ఆలయ సమీపంలో గల ఘాట్, తిక్కన పార్కు వద్ద గల పెన్నా బ్యారేజీని గురువారం ఆయన పరిశీలించారు. నిమజ్జన సమయంలో భారీ క్రేన్లు, మర బోట్లు, బ్యారికేడ్లు, లైటింగ్, సీసీ కెమెరాలు, తదితరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

రానున్న ఎన్నికల్లోనూ
వైఎస్సార్‌సీపీని ఆదరించాలి

- ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఎంపీ, పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 23వ డివిజన్ పరిధిలో గల అనగుంట, బ్యాంక్ కాలనీలో రూ.62 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రెయిన్ పనులకు శంకుస్థాపనను గురువారం చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడారు. నాడు - నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దారని చెప్పారు. ఆరోగ్య రక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని తగిన వైద్య సేవలను అందించనున్నారని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని విధంగా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, మర్రిపాడు జెడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి, కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, పాతపాటి పుల్లారెడ్డి, రైల్వే బోర్డు సభ్యుడు స్వర్ణా వెంకయ్య, నేతలు ఏసునాయుడు, హరిబాబుయాదవ్, రామశివారెడ్డి, మల్లికార్జున్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని ఎంపీ, పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుజబుజనెల్లూరులోని రామాలయ వీధికి చెందిన 50 కుటుంబాలు పార్టీలో చేరాయి. నగరంలోని తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువాలను కప్పి ఎంపీ సాదరంగా ఆహ్వానించారు.

నిర్మాణ రంగంతోనే దేశ ప్రగతి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): దేశ ప్రగతికి నిర్మాణ రంగమే కీలకమని, విస్మరిస్తే భవిష్యత్తులో ప్రభుత్వాలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీడబ్ల్యూఎఫ్‌ఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి జోసఫ్ పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీఆర్సీ సెంటర్ నుంచి ముత్తుకూరు గేట్ వరకు ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు నిర్వహించనున్న సీడబ్ల్యూఎఫ్‌ఐ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాల్లో భాగంగా కార్యక్రమాన్ని జరిపామని వెల్లడించారు. సీడబ్ల్యూఎఫ్‌ఐ జాతీయ ఉపాధ్యక్షుడు సాయిబాబా, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగరావు, ఏపీ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు రమణరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అజయ్‌కుమార్, చాన్‌బాషా, అల్లాడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జోసఫ్

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌ను ఇస్కాన్ సిటీలోని ఆయన నివాసంలో ప్రముఖ వ్యాఖ్యాత, బ్రదర్ షఫీ మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ కరిముల్లా, వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ మీరామొహిద్దీన్ పాల్గొన్నారు.



22 మందికి పింఛన్ల పంపిణీ



నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని 53వ డివిజన్ పరిధిలో గల గాంధీ గిరిజన కాలనీ, వెంకటేశ్వరపురం ప్రాంతాలకు చెందిన 22 మందికి పింఛన్లను నూతనంగా గురువారం అందజేశారు. గాంధీ గిరిజన కాలనీలోని వార్డు సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ సుజాత, సచివాలయ ఇన్‌చార్జి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి సత్కారం



నెల్లూరు (దర్గామిట్ట): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జి రామిరెడ్డి రోజారెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని సత్కరించారు.

పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలి



నెల్లూరు సిటీ: కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. అయ్యప్పగుడి, వేదాయపాళెం తదితర ప్రాంతాల్లో గురువారం పర్యటించిన ఆయన మాట్లాడారు. తడి, పొడి చెత్తను ఇళ్ల నుంచి వాహనాల ద్వారా మాత్రమే సేకరించాలని సూచించారు. వీధుల్లో వ్యర్థాలు వేస్తే స్థానికులకు హెచ్చరించాలని కార్యదర్శులకు సూచించారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ పాల్గొన్నారు.

- నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం, బీఈడీ కళాశాల, పత్తివారి స్కూల్, నలంద ఇంగ్లిష్ మీడియం స్కూల్, తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను కమిషనర్ పరిశీలించారు. కేంద్రాల్లో వసతులను కల్పించాలని సూచించారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పించండి

నెల్లూరు సిటీ: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై కార్పొరేషన్ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్న వైద్యశిబిరాల్లో సాధారణ వైద్యులతో పాటు ఆర్థో, గైనకాలజీ, పీడియాట్రిక్స్, తదితర విభాగాల వైద్య నిపుణులు పాల్గొనేలా చర్యలు చేపట్టనున్నామని వెల్లడించారు. అడిషనల్ కమిషనర్ శర్మద, టీపీఆర్వో ప్రసాద్, హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

నెల్లూరు(బృందావనం): నగరంలోని వేణుగోపాలస్వామి దేవస్థాన స్థలంలో ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్వహిస్తున్న నర్సరీ, కేఫ్‌ను గురువారం తొలగించారు. ఈ సందర్భంగా దేవస్థాన ఈఓ చంద్రశేఖర్‌రావు మాట్లాడారు. కస్తూరిదేవి గార్డెన్స్ ఎదురుగా దేవస్థానానికి సంబంధించిన సర్వే నంబర్ 522లో 60 అంకణాల స్థలాన్ని ఆక్రమించి బృందావనం గార్డెన్స్‌కు చెందిన వారు నర్సరీ, కేఫ్‌ను నిర్వహిస్తున్నారని వివరించారు. దీనిపై వారం క్రితం నోటీసులను జారీ చేశామని తెలిపారు. ఈ తరుణంలో పోలీస్ సిబ్బంది సహకారంతో ఆక్రమణలను తొలగించామన్నారు. జిల్లా దేవదాయ శాఖ అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కళా సంబరాలు

నెల్లూరు(బృందావనం): పురమందిర ప్రాంగణంలోని వర్ధమాన సమాజ హాల్లో శాంతి కల్చరల్స్ అధ్యక్షుడు అమానుల్లాఖాన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జానపద కళా సంబరాలు అలరించాయి. పండరి భజన గురువులు తంబిశెట్టి కృష్ణదాస్, శ్రీకాంత్‌యాదవ్ శిష్య బృందం ప్రదర్శించిన పండరి భజనలు.. కోలాట గురువులు పాశం కోటేశ్వరమ్మ, వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శనలు, జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి. గాయకుడు దోస్త్‌బాషా ఆలపించిన గీతాలు మైమరపించాయి. చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధినేత రమేష్‌బాబు, ప్రపంచ తెలుగు సమాఖ్య నెల్లూరు ప్రాంత అధ్యక్షుడు బలరామయ్యనాయుడు, బుల్లితెర నటుడు మురళీమోహన్‌రావు, గౌస్‌బాషా, సుబ్బారావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఇంజినీర్స్ డే నేడు

నెల్లూరు(మినీబైపాస్): నగరంలోని బీఎం ఫంక్షన్ హాల్లో ఇంజినీర్స్ డేను శుక్రవారం నిర్వహించనున్నామని ది కన్సల్టింగ్ సివిల్ ఇంజినీర్స్, ఆర్కిటెక్ట్స్, ఎల్బీఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సతీష్‌బాబు, జనరల్ సెక్రటరీ హిదాయతుల్లా పేర్కొన్నారు. ఈ మేరకు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో తిరునక్షత్ర మహోత్సవాలు

నెల్లూరు(బృందావనం): రంగనాయకులపేట గోపురంవీధిలోని వేదాంత దేశికర్ దేవస్థానంలో ఆదివణ్ శఠగోప యతీంద్ర మహాదేశికుల తిరునక్షత్ర అవతార మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. శాత్తుమొరై, తీర్థగోష్ఠిని జరిపారు.